వేములవాడ : ప్రభుత్వ పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నాయకులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థి సంఘాల నాయకులు గురువారం చేపట్టిన జిల్లా వ్యాప్త బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల ఎదుట నిరసనలు తెలుపుతూ స్కూళ్లను బంద్ చేయించారు. నీట్ పరీక్ష విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

-వేములవాడ/ఇల్లంతకుంట/కోనరావుపేట, జూలై 4

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఇక్కడ వేములవాడ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావల దిలీప్, బత్తిని శ్రీహర్ష, ఇన్నారం సాగర్, అంబటి చంద్రశేఖర్ యాదవ్, తదితరులున్నారు.

ఇల్లంతకుంట మండలంలోని ఆదర్శ పాఠశాల ఎదుట ఎస్‌ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్, నాగరాజు, సన్నీ, అనిల్, తానేయ్, అభి, కౌశిక్, శ్రీహరి, మహేశ్‌తోపాటు విద్యార్థులున్నారు.

కోనరావుపేటలో ఎన్‌ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు రాజూరి వెంకటేశ్, ఇక్కడ ఎస్‌ఎఫ్ఐ మండలాధ్యక్షుడు పిట్టల రాకేశ్, విద్యార్థి సంఘాల నాయకులు రాజు, పాల్, వినయ్, రంజిత్, సృజన్, రాహుల్ తదితరులున్నారు.

ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

ముస్తాబాద్, జూలై 4 : గూడెం గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని తహసీల్దార్ సురేశ్‌కుమార్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. గూడెంలో48 రెండు పడుకల ఇండ్ల నిర్మాణ పనులను గురువారం తహసీల్దార్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గృహ పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. ఇక్కడ చిట్లేని అంజన్ రావు, చిట్లేని శ్రీనివాసరావు, లింగంపల్లి ఎల్లాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గంధం శ్రీలత, W/o సతీష్,@ సత్తయ్య R/o. పెద్దూర్, రాజన్న సిరిసిల్ల పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 348.48 చ.గజాలు , దీని యొక్క సర్వేనెంబరు 390/6, పెద్దూర్, సిరిసిల్ల పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 05-07-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ మనువాడ సంధ్య, W/o కిరణ్‌కుమార్,R/o.చీర్లవంచ, R&R కాలనీ, వేములవాడ మండలం రాజన్న సిరిసిరి సిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెంబరు: 1439 , దీని యొక్క విస్తీర్ణం: 242.చ.గజాలు దీనియొక్క సర్వేనెంబరు 425, చీర్లవంచ,R&R కాలనీ వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 05-07-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- ఉపాధి కల్పించేందుకు చర్యలు
- సమస్యలన్నీ సీఎం రేవంత్ దృష్టికి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- టెక్స్‌టైల్ పార్క్‌లో యజమానులతో సమీక్షా సమావేశం

టెక్స్‌టైల్ పార్క్ పరిపాలనా భవనంలో యజమానులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల రూరల్, జూలై 4: నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లోని యజమానులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. టెక్స్‌టైల్ పార్క్‌లోని సమస్యలు, పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తి తదితర అంశాలపై యజమానులు వివరించారు. టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధి, కార్మికులకు ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకం, సమస్యలను అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్‌కుమార్ వివరించారు. అనంతరం పార్క్‌లోని పరిశ్రమలు, ఉత్పత్తి తీరును ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించి, విలేకరులతో మాట్లాడారు. చేనేత, నేత కార్మికుల సమస్యలపై సీ ఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కార్మికులకు చేతి నిండా పనికల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నేత కార్మికుల సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతనే పక్కా ప్రణాళికతో ముందకెళ్లాలని ఆలోచన చేస్తున్నామన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లో 50శాతం విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని, పరిశ్రమల ఏర్పాటుకు ఎన్వోసీ ఇప్పించాలని, కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని పార్క్ యజమానులు కోరినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లి, చర్చిస్తామన్నారు. నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బకాయిలు విడుతల వారీగా విడుదల చేస్తున్నామన్నారు. ఈనెల 6న వర్క్ టూ ఓనర్ పథకం, ఇతర సమస్యలపై కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, చేనేత చౌళిశాఖ ఏడీల ఆధ్వర్యంలో య జమానులు, కార్మికులు, ఆసాములతో పాటు కార్మిక సంఘ నాయకులందరితో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో వారి సూచనలు,అభిప్రాయాలను తీసుకుని, తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం అండ గా ఉంటుందని, పరిశ్రమ మనుగడకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, చేనేత జౌళి శాఖ ఆర్‌డీడీ వెంకట్రావు, ఏడీ సాగర్, టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్‌కుమార్, యజమానులున్నారు.

వ్యవసాయ కళాశాల సందర్శన

తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బాబూజగ్జీవన్‌రాం వ్యవసాయ కళాశాలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో అసోసియేట్ డీన్‌తో ఆయన సమావేశమయ్యారు. కళాశాల కోసం భూములు అందించిన వారికి న్యాయం చేయాలని, భూములు కోల్పోయిన వారికి కొందరికి వ్యవసాయ కళాశాలలో ఉద్యోగాలు అందించారని వివరించారు. అంతకుముందు కళాశాలలో ఎమ్మెల్యేను భూములు కోల్పోయిన బాధితులు కలిసి, న్యాయం చేయాలని వేడుకున్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

వేములవాడ, జూలై 4 : వన మహోత్సవంలో మున్సిపల్, సెస్ అధికారులు సమన్వయంతో పని చేసి విద్యుత్ స్తంభాలకు తగలకుండా సరైన ప్రాంతాలను ఎంపిక చేసి మొక్కలు నాటి కాపాడాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో రాజన్న ఆలయ పల్లకీ సేవలు తిరిగేందుకు వీలుగా దాదాపు రూ.10 లక్షలతో 23 విద్యుత్ స్తంభాలను ఏర్పాటును గురువారం ప్రారంభించి మాట్లాడారు. మొక్కలు నాటి చెట్లుగా పెరిగి అవి విద్యుత్ తీగలకు తగులుతున్నాయని మళ్లీ చెట్లను కొట్టేసే విధానానికి స్వస్తిపలకాలని పేర్కొన్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్, సెస్ ఏడీ శ్రీధర్, ఏఈ సిద్ధార్థ, కౌన్సిలర్లు జోగిని శంకర్, ఇప్పపూల అజయ్, నాయకులు తదితరులున్నారు.

ప్రజాసేవలో కొనసాగాలి

ఎల్లారెడ్డిపేటలో జడ్పీటీసీ లక్ష్మణ్‌రావుకు జ్ఞాపికను అందిస్తున్న రమేశ్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట, జూలై 4: ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో జడ్పీటీసీగా ఎన్నికైన చీటి లక్ష్మణ్‌రావు పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజా సేవలో కొనసాగాలని ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్ ఆకాంక్షించారు. గురువారం జడ్పీటీసీగా చీటి లక్ష్మణ్‌రావుకు వీడ్కోలు సందర్భంగా జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నాయకులు సుధాకర్‌రావు,మందాటి రాము, బంటి, సీత్యానాయక్,ఆశీర్వాదం ఉన్నారు.

యువత స్వయం ఉపాధి ఎంచుకోవాలి


వేములవాడ పట్టణంలో హోటల్‌ను ప్రారంభిస్తున్న మనోహర్ రెడ్డి

వేములవాడ, జూలై 4: యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం వేములవాడ పట్టణం బస్టాండ్‌లో టీ మేట్ హోటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్న వ్యాపారాలు ఉపాధికి తొలిమెట్టవడమే కాకుండా ఆర్థికంగా కూడా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, వెంకట్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రాఘవరెడ్డి, తిరుపతి, పులి రవి, హోటల్ యజమాని పరశురామ్ గౌడ్ తదితరులున్నారు.

బకాయిలు ఇప్పించండి

వేములవాడలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేట్ కళాశాలల యజమానులు

వేములవాడ, జూలై 4: ప్రైవేట్ కళాశాలలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఇప్పించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ప్రైవేట్ కళాశాలల యజమానులు గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. రెండు సంవత్సరాలుగా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు నడపడం కష్టతరంగా మా రిందన్నారు. ఇక్కడ డిగ్రీ కళాశాలల యజమానుల సంఘం నాయకులు జితేందర్ రావు, గుండా శ్రీకాంత్, భూమేశ్, విష్ణు తదితరులున్నారు.

మండలాలకు ప్రత్యేకాధికారుల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడ రూరల్: వేములవాడఅర్బన్ ప్రత్యేకాధికారి దివ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీవో

ఎల్లారెడ్డిపేట : ప్రత్యేకాధికారి భాస్కర్‌కు అభినందనలు తెలుపుతున్న ఎంపీడీవో, సిబ్బంది

కలెక్టరేట్, జూలై 4 : జిల్లాలోని 12 మండలాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీపీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం ప్రకారం స్పెషల్ ఆఫీసర్లగా జిల్లాస్థాయి అధికారులను నియమించారు. బోయినపల్లి మండలానికి జిల్లా ఫిషరీస్ అధికారి జీ శివప్రసాద్, చందుర్తి మండలానికి జిల్లా పశు సంవర్ధక అధికారి కే కొమురయ్య, ఇల్లంతకుంట మండలానికి జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు, గంభీరావుపేట మండలానికి జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎన్ రాఘవేందర్, కోనరావుపేట మండలానికి వేములవాడ ఆర్డీవో ఎస్ రాజేశ్వర్, ముస్తాబాద్ మండలానికి జిల్లా ఉద్యానవన అధికారి ఎం జ్యోతి, రుద్రంగి మండలానికి ఎస్డీసీ ఆర్ వీ రాధాబాయి, తంగళ్లపల్లి మండలానికి సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, వీర్నపల్లి మండలానికి జిల్లా భూగర్భ జలశాఖాధికారి జీ నర్సింహులు, వేములవాడ మండలానికి జిల్లా ఆడిట్ ఆఫీసర్ బీ స్వప్న, వేములవాడ రూరల్ మండలానికి జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం, ఎల్లారెడ్డిపేట మండలానికి జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్‌ను నియమించారు.

అనుపురంలో జడ్పీటీసీ మ్యాకల రవిని సన్మానిస్తున్న అర్బన్ మండల నాయకులు

మండల ప్రజలకు రుణపడి ఉంటా

- జడ్పీటీసీ మ్యాకల రవి

వేములవాడ రూరల్, జూలై 4: జడ్పీటీసీగా తనకు అవకాశం కల్పించిన మండల ప్రజలకు రుణపడి ఉంటానని వేములవాడ జడ్పీటీసీ మ్యాకల రవి పేర్కొన్నారు. గురువారం వేములవాడ మండలం అనుపురం గ్రామంలో జడ్పీటీసీ పదవీకాలం పూర్తి చేసుకున్న ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, తనకు జడ్పీటీసీగా అవకాశం కల్పించిన బీఆర్‌ఎస్ పార్టీతోపాటు మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబుకు రుణపడి ఉంటామన్నారు. ప్రతి గ్రామంలో జడ్పీనిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సందీప్, శ్రీనివాస్, మల్లేశం, రవీందర్, దేవయ్య, కిషన్‌తోపాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలకు సన్మానం

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో కాంగ్రెస్ ఎంపీటీసీలు రంగు వెంకటేశ్, బొడ్డు శంకరవ్వ, శ్యామలను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు బొడ్డు రాములు, గోవర్ధన్, కరుణాకర్, పరశురాములు, రోమాల ప్రవీణ్ తదితరులున్నారు.

ఆరెకటిక సంఘం కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన ఆరె కటిక సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

వేములవాడ, జూలై 4: వేములవాడ పట్టణ ఆరెకటిక సంఘం కార్యవర్గం ఎన్నికలు గురువారం జరిగాయి. ఇందులో అధ్యక్షుడిగా తూప్కారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా గోగికారి మధు, గౌరవాధ్యక్షుడిగా గోగికారి శివాజీ, ఉపాధ్యక్షుడిగా గోగికారి రమేశ్, సహాయ కార్యదర్శిగా గోగికారి మధు, కోశాధికారిగా తూపుకారి మల్లేశ్, ముఖ్య సలహాదారులుగా గోగికారి సత్యం, గోగికారి రాజు, కాంటికార్ రాజు, గోగికారి రాము, కార్యవర్గ సభ్యులుగా రాములు, అచ్చయ్య, అంజయ్య, వేణు, విక్రాంత్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని నాయకులు సన్మానించారు.

డిక్షనరీల అందజేత

ఇల్లంతకుంట, జూలై 4 : మండలంలోని గాలిపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు సాంబశివుడు త్రిభాషా డిక్షనరీలను గురువారం అందజేశారు. విద్యార్థులు మంచిగా చుదువుకోవాలని చూచించారు. ఉపాధ్యాయుడిని పలువురు అభినందించారు.

బస్వాపూర్‌లో మీ కోసం..

సిరిసిల్ల రూరల్, జూలై 4: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో గురువారం రాత్రి పోలీసు శాఖ ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయమని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. ఇక్కడ ఎస్ఐ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

కోనరావుపేట, జూలై 4: పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కనుకమ్మ అన్నారు. మండలంలోని కొలనూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇక్కడ హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీటీచర్ మల్లీశ్వరి, వైద్యసిబ్బంది ఉన్నారు.

ఐదెకరాలున్న రైతుల వరకే పెట్టుబడి సాయమివ్వాలి

ముస్తాబాద్, జూలై 4 : ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతలకే రైతు భరోసా పథకాన్ని వర్తింపచేయాలని మెజార్టీ రైతులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని పోతుగల్ రైతు వేదికలో గురువారం పోతుగల్ సహకారం సంఘం ఆధ్వర్యంలో రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ జిల్లా సహకార అధికారి బుద్ధానాయుడు, బాపురావు, వ్యవసాయాధికారి వెంకటేశ్, రమాదేవి, రవికుమార్, సహకార సంఘం డైరెక్టర్లు సతీశ్‌చందర్ రావు, నర్సింలు, లక్ష్మణ్‌రావు, ఆనంద్ కీర్తన్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగుచేసే ప్రతి ఎకరాకూ రైతు భరోసా ఇవ్వాలి

వేములవాడ రూరల్, జూలై 4: సాగుచేసే ప్రతి ఎకరాకూ రైతు భరోసా ఇవ్వాలని వేములవాడ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేములవాడ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసాపై ప్రజాఅభిప్రాయ సమావేశం నిర్వహించారు. రూ.500 బోనస్ ప్రకటించాలని పలువురు రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీవో బుద్ధనాయుడు, సూపరింటెండెంట్ రమ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వైస్ చైర్మన్ తూం కాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, జేసింత, కొండ వెంకటేశ్, అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీరెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కరు సురేందర్‌రెడ్డి, గుగులోతు బులవ్వ, దొంతగోని రాజయ్య, రమేశ్, రైతులు పాల్గొన్నారు.

ఐటీఐలో రెండో విడుత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, జులై 4: ఐటీఐలో రెండో విడుత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకయ్య తెలిపారు. మొదటి విడుత అడ్మిషన్ల కోసం జూలై 15లోపు గడువు ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లను ఎస్ఎస్‌సి, కుల ధ్రువీకరణ(కొత్తది),లోకల్, స్టడీ, టీసీను ఆన్‌లైన్‌లో పాస్‌పోర్ట్ సైజ్‌ఫొటో సహా స్కాన్ చేసి అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇందుకు http://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో మొబైల్ నెంబర్‌తో రిజిష్టర్ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఐటీఐ సిరిసిల్ల కళాశాలలో ఎలక్ట్రిషన్, ఫిటర్, మోటర్ మెకానిక్ వెహికిల్, వెల్డర్, డీఎంసివిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్లలో అవకాశం ఉందన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం


ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ప్యాక్స్ చెర్మన్, సెస్ డైరెక్టర్, బీఆర్‌ఎస్ నాయకులు

రుద్రంగి, జూలై 4: స్థానిక ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో రుద్రంగి మండల కేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపారాణిమహేశ్, ఎంపీటీసీ మంచె లావణ్యారాజేశం, కోఆప్షన్ సభ్యులు జమీల బేగంలను సనుగుల పీఏసీఎస్ చెర్మన్ జలగం కిషన్‌రావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగం స్వరూపారాణి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రుద్రంగి మండలాన్ని మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్యాక్స్ చెర్మన్ జలగం కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కంటెరెడ్డి, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, దుబ్బ రవి, కర్ణవత్తుల దేవేందర్, మేకల రాజేందర్, తలారి నర్సయ్య, బాబా, దయ్యాల నారాయణ, సింగారపు గంగాధర్ నాయకులున్నారు.

నూతన సీఐల బాధ్యతల స్వీకరణ

ఎస్పీ అఖిల్ మహాజన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టౌన్ సీఐ కృష్ణ

తెలంగాణ చౌక్, జూలై 4: సిరిసిల్ల టౌన్ నూతన సీఐగా కే కృష్ణ, రూరల్ సీఐగా కే మొగిలి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రజాసంఘాల నాయకులపై కేసులు ఎత్తివేయాలి

కలెక్టరేట్, జూలై 4 : పోడు భూముల పోరాటంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులపై కేసులు ఎత్తివేయాలని ప్రతినిధి మల్లారపు అరుణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు భూముల పోరాటంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం కోర్టులో ఐదోసారి హాజరయ్యారు. నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిరిసిల్ల బీవైనగర్‌లో సీఐటీయూ కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పోడు రైతుల పక్షాన నిలబడిన ప్రజాసంఘాల నాయకులపై కూడా కేసులు ఎత్తివేయాలని కోరారు. హక్కు పత్రాలు ఇవ్వకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు విమల, మల్లారపు ప్రశాంత్, జాలపల్లి మనోజ్ కుమార్, ఇసంపెల్లి కొమురయ్య, జింక పోషయ్య, గుర్రపు నరేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన ఎస్పీ శేషాద్రిని రెడ్డి

ఆది శ్రీనివాస్‌కు బొకేను అందజేస్తున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ, జూలై 4: వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ డీఎస్పీ నాగేంద్రాచారి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ, జూలై 4: వేములవాడ పట్టణంలోని శ్యామకుంటలో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ భవనంలో కూరగాయలు అమ్ముకొనేందుకు అర్హత కలిగిన వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ అన్వేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5 నుంచి 17వ తేదీ వరకు వీధి వ్యాపారం లైసెన్స్ కలిగి ఉండి కూరగాయలు, పూలు, పండ్లు విక్రయించుకునే వారు మాత్రమే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

వేములవాడ : తెలంగాణ చౌక్‌లో కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ఉమ, నాయకులు

కలెక్టరేట్ : కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్

కలెక్టరేట్, జూలై 4 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను జిల్లా ఘనంగా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్‌లోని హాల్‌లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా అధికారులు నీల రాఘవేందర్, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ముస్తాబాద్, జూలై 4 : మండల కేంద్రంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మండల గొల్ల కుర్మ సంఘాల అధ్యక్షులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులున్నారు.

వేములవాడ, జూలై 4: వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో కొమురయ్య చిత్రపటానికి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు కనకయ్య, వైస్ ఎంపీపీ జక్కుల కవితతిరుపతి, జడ్పీటీసీ నాగం కుమార్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య, శంకర్, శ్రీనివాస్, చిమ్మల్ల మల్లేశం, కృష్ణ, మహేశ్, పరశురాం,బుగయ్య, తిరుపతి , అంజి, మల్లేశం, అనిల్, దేవరాజు కొమురయ్య తదితరులున్నారు.

చందుర్తి, జూలై 4 : మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద మండల కుర్మ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం కుమార్, కురుమ సంఘం మండలాధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, గొట్టె ప్రభాకర్, తిప్పని శ్రీనివాస్, బత్తుల కమలాకర్, మ్యాకల పరశురాములు, ఏనుగుల కృష్ణ, పోతరాజు రవి, నగేశ్ తదితరులున్నారు.

ముస్తాబాద్ : దొడ్డి కొమురయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న గొల కుర్మ సంఘం నాయకులు

విద్యుత్ మోటర్ దొంగల అరెస్ట్

ఇల్లంతకుంట, జూలై 4 : మండలంలోని తాళ్లపెల్లిలో విద్యుత్ మోటర్‌ను దొంగతనం చేసిన ఇద్దరిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మండలంలోని తాళ్లపెల్లి గ్రామానికి చెందిన రైతు నాంపెల్లి కనుకయ్య తన వ్యవసాయ బావి వద్ద ఉన్న విద్యుత్ మోటర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు ఇచ్చాడన్నారు. ఈ మేరకు గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా తాళ్లపెల్లిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పట్టుకుని విచారించామన్నారు. బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామానికి చెందిన బిగుళ్ల శ్రావణ్, ముత్తన్నపేట గ్రామానికి చెందిన కనగాండ్ల అజయ్‌ను విచారించగా ఒక బైక్, మోటర్ ఎత్తుకెళ్లామని తెలిపారన్నారు. ఈ మోటర్‌ను గుండ్లపల్లి గ్రామంలో వానరాసి కొమురయ్యకు రూ.3 వేలకు విక్రయించి డబ్బులను జల్సాలకు ఖర్చు చేశామన్నారు. వీరి వద్ద నుంచి విద్యుత్ మోటర్, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్ఐ తెలిపారు. దొంగలను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్ఐ అభినందించారు.

రాజన్న ఆలయంలో మాసశివరాత్రి పూజలు

అద్దాల మండపంలో లింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ టౌన్, జూన్ 4 : మాసశివరాత్రి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం, రాత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు నమిలకొండ ఉమేశ్ ఆధ్వర్యంలో ఉపప్రధానార్చకులు చంద్రగిరి శరత్, ప్రతాప శ్రీనివాస్, దుమాల వాసు, గోపన్నగారి రఘు, చందు, అనువంశిక అర్చకులు నందగిరి భాను, చొప్పకట్ల భాను, తంగుడిగ కోటేశ్ స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలకు అభిషేక పూజలను నిర్వహించారు. రాత్రి అర్చకులు మహాలింగార్చన నిర్వహించారు. ఇక్కడ ఆలయ వేదపండితులు, అర్చకులు, అనువంశిక అర్చకులు, భక్తులున్నారు.